VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 26-10-2023 సంపుటి : 06 సంచిక : 52 పేజీలు : 8 వెల : రూ 3-00

## చంద్రబాబు విడుదలపై
# అందరిలో ఉత్కంఠ



విజయవాడ,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎప్పుడు విడు దల అవుతారు? సుప్రీం కోర్టు తీర్పు ఎప్పుడొస్తుంది? ఆ తీర్పు ఎలా వస్తుంది? అసలు ఏం జరగబో తోంది? పండుగ పర్వదినాల్లో కూడా ఇదే చర్చ. ఈ నెల 30 నుంచి సుప్రీం కోర్టు పునఃప్రారంభమ వు తోంది. ఏపీ హైకోర్టులో వెకేషన్ బెంచ్‌కు చంద్రబాబు బెయిల్ పిటిషన్ బదిలీ చేయాలని ఆయన తరఫు న్యాయ వాదులు కోరగా ఇప్పుడు ఏపీ హైకోర్టులో ఏం జరగబోందనే చర్చ కూడా అంద రిలో ప్రారంభమైంది. అసలు చంద్రబాబు ఎప్పుడు విడుదల అవుతా రని, కోర్టు తీర్పులు ఏం చెబుతాయని సర్వాత్రా ఉత్కంఠ మొదలైంది. చంద్రబాబుపై వివిధ కోర్టుల్లో ఉన్న కేసులపై ఇప్పుడు ఏపీలో ఎడతెగని చర్చ జరుగుతోంది. కోర్టుల్లో పడుతున్న వాయిదాలు.. సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై వాదనలు ముగిసి తీర్పు రిజర్వు చేశారు. స్కిల్ కేసులో బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో కూడా వాదనలు జరగాల్సి ఉంది. మొన్న ఆరోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. తిరిగి మధ్యాహ్నం విచారణ ప్రారంభం అయిన వెంటనే ఈ పిటిషన్‌పై విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేయాలని చంద్ర బాబు తరఫు న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. ఈసారి వాయిదా నాటికి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై నివేదిక కోర్టు ముందు ఉంచాలని విచారణను న్యాయమూర్తి వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేశారు. శుక్రవారం వెకేషన్ బెంచ్ ముందు ఈ కేసు విచారణకు రానుంది. ఏం జరుగు తుందనే ఆసక్తికరంగా మారింది.

## ఈ పోరాటం నాదే కాదు.. ప్రజలందరిదీ: భువనేశ్వరి



చంద్రగిరి: తమ జీవితాల్లో వెలుగులు నింపుతారని తెదేపా అధినేత చంద్రబాబుపై రాష్ట్ర ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని నారా భువనేశ్వరి అన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని అగరాలలో నిర్వహించిన 'నిజం గెలవాలి' కార్యక్రమంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టు, అనంతర పరిణామాలను వివరించారు."నా బాధను మహిళలు అర్థం చేసుకుంటారని భావిస్తున్నా. రాజకీయాలు చేసేందుకు నేను ఇక్కడికి రాలేదు. నిజం గెలవాలి అని చెప్పేందుకే ఇక్కడికి వచ్చా. ఈ పోరాటం నాదే కాదు.. ప్రజలందరిదీ. ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. 3వేల మంది అనాథ పిల్లలకు చదువు చెప్పిస్తున్నాం. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించేవారు. ప్రజల తర్వాతే కుటుంబానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలని నిత్యం ఆలోచించేవారు. సరైన రోడ్డు లేని ప్రాంతంలో, రాళ్లు.. రప్పల మధ్య హైటెక్ సిటీ ఏంటని?.. నిర్మాణ సమయంలో అందరూ హేళన చేశారు. అయినా, పట్టించుకోకుండా చిత్తశుద్ధితో పనిచేసి లక్షల మంది ఐటీ ఉద్యోగుల కుటుంబాల్లో సంతోషం నింపారు.స్కిల్, రింగ్‌రోడ్, ఫైబర్‌నెట్ కేసులు అంటున్నారు. ఏ కేసులోనైనా ఆధారాలు ఉన్నాయా? రాష్ట్రాభివృద్ధికి ఐదేళ్లపాటు ఎంతో కష్టపడ్డారు. ఆరోగ్యం కూడా పట్టించుకోకుండా పనిచేసేవారు. పుంగనూరులో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న తెదేపా కార్యకర్తలపై దాడి చేశారు. ఎన్నాళ్లీ దారుణాలు? అందరం చేయీ.. చేయీ కలిపి పోరాడుదాం.

## హమాస్ ఉగ్ర సంస్థ కాదు : టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్

జెరూసలెం : భూమిని కాపాడుకునేందుకు పోరాడుతున్న విమోచన సంస్థని, అది ఉగ్రవాద సంస్థ కాదని టర్కీ అధ్యక్షుడు తాయిప్ ఎర్డోగాన్ అన్నారు. పార్లమెంట్ భవనంలో తమ పార్టీ చట్టసభ సభ్యులను ఉద్దేశించి ఎర్డోగాన్ మాట్లాడుతూ ఇజ్రాయెల్, హమాస్ తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కోరారు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొనేలా ముస్లిం దేశాలు కలిసిరావాలని పిలుపు ఇచ్చారు.గాజాపై దాడులు నిలిపివేసేలా ఇజ్రాయెల్‌పై ప్రపంచ నేతలు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. తాను గతంలో ప్లాన్ చేసుకున్నట్టు ఇజ్రాయెల్ సందర్శించకపోవడంతో తమ సదుద్దేశాలను ఇజ్రాయెల్ మానవతాసాయం అందించేందుకు, ఖైదీల మార్పిడి కోసం రాఫా బోర్డర్‌ను ఓపెన్ చేయాలని ఎర్డోగాన్ ఇరు పక్షాలను కోరారు.ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధాన్ని నివారించడంలో ఐక్యరాజ్యసమితి వైఫల్యం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించగా, ఇక హమాస్ దాడుల్లో ఇజ్రాయల్‌లో 1400 మంది మరణించారు.

# దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో ఉద్రిక్తత..

### ఒకరు మృతి





కర్నూలు జిల్లా: దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో ఒకరు మృతి చెందగా, 60 మందికిపైగా గాయపడ్డారు. కర్రల సమరాన్ని చూసేందుకు కొందరు స్థానికులు చెట్టు ఎక్కారు.ప్రమాద వశాత్తూ చెట్టు కొమ్మ విరిగిపడి గణేష్ అనే యువకుడు మృతిచెందాడు. గాయాలపాలైన వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.దేవరగట్టులో ప్రతీ ఏడాది దసరా పండుగ రోజున బన్నీ ఉత్సవం కర్రల యుద్ధంగా జరుగుతుంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని పాటిస్తూ బన్ని ఉత్సవాన్ని మంగళవారం అర్ధరాత్రి కొనసాగించారు. ఈ నేపథ్యంలో దేవరగట్టులో మరోసారి సంప్రదాయమే గెలిచింది. ఆచారం పేరిట యథావిధి ఈ భక్తి పోరాటం కొనసాగింది.ఈ బన్నీ ఉత్సవ యుద్దానికి పూర్వ చరిత్ర ఉంది. మాలమల్లేశ్వర విగ్రహం కోసం దేవరగట్టుతో పాటు చుట్టుపక్కల గ్రామాలవారు కర్రలతో కొట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దసరా రోజున అర్ధరాత్రి వేళా స్వామి విగ్రహాన్ని తీసుకెళ్తే అంతా మంచి జరుగుతుందని అక్కడి ప్రజల నమ్మకంతో.. ఉత్సవంలో పాల్గొంటారు.ప్రతీ ఏడాది జరుగుతున్న ఈ సమరంలో అనేక మందికి గాయాలయ్యి, తలలు పగిలి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇదివరకూ అనేకసార్లు జరిగింది. మా ఆచార సాంప్రదాయాన్ని ఇలాగే కొనసాగిస్తాం.. మాళమల్లేశ్వర స్వామిని దక్కించుకోవడంలో వెనుకడుగు వేసేది లేదన్న భక్తులు.. ఈ కర్రల సమరంలో సుమారు 2 లక్షల మందికి పైగా పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



:-నంద్యాల( విభారె న్యూస్) ,:-ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఈవీఎంల భద్రత గోడౌన్లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన (ఈఒఅ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్లకు సంబంధించి ఈఒఅ కార్యక్రమం బెల్ ఇంజనీర్లు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహకారంతో లక్ష్యం మేరకు పూర్తి చేయాల న్నారు. జిల్లాకు వచ్చి ప్రస్తుతం గోడౌన్ లో నిల్వ ఉన్న 3003 కంట్రోల్ యూనిట్లు, 5129 బ్యాలెట్ యూనిట్లు, 4922 వివి ప్యాట్ల ప్రథమ స్థాయి పరిశీలన ఇప్పటివరకు పూర్తయిందని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి కలెక్టర్ కు వివరించారు. ఇంకా 1355 కంట్రోల్ యూనిట్లు, 19 60 బ్యాలెట్ యూనిట్లు,1960 ు ల ప్రథమ స్థాయి పరిశీలన ప్రక్రియను వచ్చేనెల 10 వ తేదీ లోగా పూర్తిచేయాలని కలెక్టర్ఆదేశించారు.

## ఇద్దరు భారత సంతతి శాస్త్రవేత్తలకు అమెరికా సైంటిఫిక్ అవార్డు

న్యూఢిల్లీ: ఇద్దరు భారతీయ సంతతి శాస్త్రవేత్తలకు అమెరికాలో అరుదైన గౌరవం దక్కింది. అశోక్ గాడ్గిల్, సుబ్రా సురేశ్‌లకు నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అవార్డు దక్కింది. అమెరికాలో టెక్నాలజీ రంగంలో ఇచ్చే అత్యున్నత అవార్డు ఇదే కావడం విశేషం. మంగళవారం రోజున ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఈ పతకాలను అందజేశారు.అశోక్ గాడ్గిల్ ప్రస్తుతం కాలిఫోర్నియా వర్సిటీలో ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. లారెన్స్ బెర్కిలీ నేషనల్ ల్యాబ్‌లో సీనియర్ సైంటిస్టుగా ఉన్నారు. సుస్థిర అభివృద్ధి రంగంలో ఆయన ఆవిష్కకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. శుద్ధ నీరు, ఇంధనం, శానిటేషన్ డెవలప్మెంట్‌కు అవసరమైన సమర్థ సాంకేతిక విధానాలను ఆయన డెవలప్ చేశారు. ముంబైలో గాడ్గిల్ జన్మించారు. ముంబై వర్సిటీలో ఆయన ఫిజిక్స్ చదివారు. కాన్పూర్‌లో ఐఐటీ పీజీ చేశారు. బెర్కిలీలోని కాలిఫోర్నియా యూనివర్సిటీ నుంచి ఎంఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేశారు.మరో శాస్త్రవేత్త సుబ్రా సురేశ్.. అమెరికాలో బయో ఇంజినీర్‌గా చేస్తున్నారు. గతంలో మాసాచుసెట్స్ టెక్నాలిజీ ఇన్‌స్టిట్యూట్‌లో డీన్ గా చేశారు. ఇంజినీరింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సెన్సెస్, మెడిసిన్ రంగాల్లో పరిశోధన చేశారు.

## జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిగా శిక్షణ



కర్నూలు :- - న్యూస్‌కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిగా శిక్షణ పొందడానికి శ్రీ మక్తల్ భరత్ కుమార్ రెడ్డి నియుక్తులు ఐయ్యారు. భరత్ కుమార్ రెడ్డి 2022 గ్రూప్-1 బ్యాచ్ కు చెందిన వారు...× దాదాపు 8 నెలల పాటు కర్నూలు జిల్లా నందు శిక్షణ పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం చే నియమింపబడ్డారు. బుధవారం ఉదయం భరత్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన గారిని మర్యాదపూర్వకంగా కలిసి తనను పరిచయమును చేసుకొని జిల్లా నందు శిక్షణ పొందడానికి అనుమతిని తీసుకున్నారు...×

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



పెద్దకడబూరు అక్టోబరు 25 ( విభారె న్యూస్) పెద్దకడబూరు గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యం లోబుధవారం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భం గా రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు కన్నీటిని చవి చూస్తుంది వర్షాలు లేక పంటలు ఎండిపోతు ఉండడంతో పెట్టుబడులు పెట్టి వ్యవసాయ సాగుకు పగలే 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నేడే పెద్దకడబూరుకు ఎమ్మెల్యే రాక



పెద్దకడబూరు అక్టోబరు 25 ( విభారె న్యూస్) పెద్దకడబూరు గ్రామంలో నూతంగా సీఎండీఎఫ్ నిధులు 35 లక్షలతో నిర్మించిన ముస్లింల షాదీఖానాను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నేడు అనగా గురువారం ఉదయం 10: 30 గంటలకు ప్రారంభిస్తారని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్ల ముస్లింల కల రేపు సాకారం కాబోతుందని ఆయన స్పష్టం చేశారు. కావున మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

# సంపాదకీయం

గురువారం 26-10-2023

## ఐదు రాష్ట్రాల్లోనూ సేమ్ సీన్

త్వరలో జరగనున్న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. పోలింగ్, ప్రచారం ఏమో గానీ టికెట్ల పంచాయితీ పార్టీలో చిచ్చు రాజేస్తోంది. ఈ టిక్కెట్ల వివాదం కేవలం ఒక పార్టీకి సంబంధించినది కాదు, దాదాపు అన్ని పార్టీల కథ. కానీ కాంగ్రెస్, బీజేపీలలో చాలా ఎక్కువ కనిపిస్తోంది. మధ్యప్రదేశ్‌లోనే కాకుండా రాజస్థాన్‌లోనూ టిక్కెట్ల పోరు కనిపిస్తోంది. ఇక్కడ కూడా టిక్కెట్ల రాకపోవడంపై ఆగ్రహించిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఆ పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ రెండూ దాదాపు అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను ప్రకటించాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్నప్పటికీ టికెట్‌పై పోరు కొనసాగుతోంది. టికెట్ పొందిన నేతలు సంబరాలతో ప్రచారంలో దూసుకుపోతుంటే. టికెట్ కోల్పోయిన ఆశావాహులు రోడ్డెక్కిన నిరసన గళం వినిపిస్తున్నారు. వీధుల్లో నిరసనల పర్వం మొదలైంది. చాలా చోట్ల మద్దతుదారులు దిష్టిబొమ్మలను దహనం చేశారు. తిరుగుబాటు కాంగ్రెస్‌లోనే ఉందని కాదు. కొన్ని సీట్లపై భారతీయ జనతా పార్టీలో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. ఇక్కడ, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సొంత జిల్లా సెహోర్‌లోని అష్టా స్థానంలో బీజేపీలో అసమ్మతి రాజుకుంది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యే రఘునాథ్ మాలవ్య టిక్కెట్టును పార్టీ రద్దు చేసింది. దీంతో మనస్తాపానికి గురైన రఘునాథ్ మాలవ్య తన మద్దతుదారుల ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు. అనేక స్థానాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ముగ్గురు మంత్రులు సహా 29 మంది ఎమ్మెల్యేల టిక్కెట్లను బీజేపీ రద్దు చేసింది. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌లో టిక్కెట్ల విషయంలో రచ్చ రాజస్థాన్‌లో బీజేపీకి అదే పరిస్థితి. రాజస్థాన్‌లో 124 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ విడుదల చేసింది. ఇక్కడ దాదాపు 24 సీట్లపై వివాదం నెలకొంది. టిక్కెట్లు రద్దయిన వారి మద్దతుదారులు లేదా టికెట్ రాని అభ్యర్థులు పార్టీపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జైపూర్‌లోని విద్యాధర్ నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న నరపత్ సింగ్ రాజ్వీని చిత్తౌర్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ పోటీకి దింపింది. రజ్వీకి టికెట్ రావడంతో చిత్తోర్‌గఢ్ సిట్టింగ్ ఎమ్మెల్యే చంద్రభాన్, ఆయన మద్దతుదారులు రెబల్స్‌గా మారారు. మూడు రోజులుగా చిత్తోర్ గఢ్ వీధుల్లో చంద్రభాన్ మద్దతుదారులు ఆందోళనలు చేస్తున్నారు. జైపూర్‌లోని విద్యాధర్ నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యే రజ్వీ స్థానంలో దియా కుమారికి టిక్కెట్టు ఇచ్చారు. దియా కుమారికి టికెట్ దక్కడంపై రజ్వీ మద్దతుదారులు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఉదయ్‌పూర్‌లో తారాచంద్ జైన్‌కు టికెట్ రావడంతో ఆగ్రహించిన నగర డిప్యూటీ మేయర్ పరాస్ సింఘ్వీ మద్దతుదారులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సమయంలో పరాస్ సింఘ్వీ తన మద్దతుదారుల మధ్య కూడా భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు టికెట్ కోతపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేతల మద్దతుదారుల నుంచి రాజ్‌సమంద్ నుంచి భిల్వారా వరకు నిరసనలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. మధ్యప్రదేశ్‌లో తిరుగుబాటుతో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్‌కు రాజస్థాన్‌లో కూడా కష్టాలు తగ్గేలా కనిపించడం లేదు. ఇక్కడ కూడా చాలా స్థానాల్లో ముఖ్యమంత్రి ఆశోక్ గెహ్లాట్‌కు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. టికెట్ పంపిణీ తర్వాత, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్‌పై గరిష్ట వ్యతిరేకత కనిపిస్తోంది. కోపంతో ఉన్న ఆశావాహులు కమలనాథ్ ఇంటి ముందు బలప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. షుజల్‌పూర్ నుంచి రాంవీర్ సిక్వార్ స్థానంలో యోగేంద్ర సింగ్ బంటీని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టాలన్నది ఇక్కడి ప్రజల డిమాండ్. వేలాదిగా తరలివచ్చిన జనం.. పెద్ద పార్టీ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలుగుతుందని హెచ్చరించారు. దీంతో అయా సీట్లపై నెలకొన్న ఉత్కంఠమధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో చాలా స్థానాల్లో తిరుగుబాటు ధ్వనులు కనిపిస్తున్నప్పటికీ, కొన్ని స్థానాల్లో మాత్రం పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. వీటిలో కొన్ని సీట్లు? గోవింద్‌పురా సీటు విషయంలో దిగ్విజయ్ సింగ్‌పై మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురుదాడికి దిగారు. ఇక్కడ, గోవింద్‌పురా నుండి దీప్తి సింగ్‌కు టికెట్ ఇవ్వాలని మహిళా కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ నుండి దిగ్విజయ్ సింగ్ మద్దతుదారుడు రవీంద్ర సాహును కాంగ్రెస్ పోటీకి దింపింది. రవీంద్ర సాహు ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్‌కు సన్నిహితుడని దీప్తి సింగ్ మద్దతుదారులు పేర్కొంటున్నారు. బద్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మురళీ మోర్వాల్ స్థానంలో రాజేంద్ర సింగ్ సోలంకీని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపింది. దీంతో మురళి మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురళి మద్దతుదారులు కమల్ నాథ్ ఇంటి వెలుపల నిప్పంటించు కోవడానికి ప్రయత్నించారు. ఇందులో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రతిపక్షం శాంతి ధరివాల్‌ది. కాంగ్రెస్ ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 78 మంది పేర్లను ప్రకటించగా, ధరివాల్‌కు టికెట్ దక్కలేదు. కోపంతో ఉన్న ధరివాల్ ఇటీవల మీడియా సమావేశం ఏకంగా సోనియా గాంధీ తీరునే తప్పుబట్టారు.

# సిపిఎం ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర జయప్రదం చేయండి

### - సిపిఎం జిల్లా నాయకులు గోవిందు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 25 విభారె న్యూస్. కర్నూలు జిల్లాలో అక్టోబర్ 30న ఆదోనిలో సిపిఎం ప్రజారక్షణ బేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు గోవిందు, హనుమంతు, డివిజన్ నాయకులు రాముడు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ తెస్తామని చెప్పిన పాలక పార్టీలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కర్నూలు జిల్లా నుండి ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు రాజకీయంగా అత్యున్నత పదవులు పొంది జిల్లా అభివృద్ధి నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కర్నూలు జిల్లాలో ఒక్క భారీ పరిశ్రమ కూడా లేదు. జిల్లాలో సాగునీరు, పారిశ్రామిక రంగం, విద్యాభివృద్ధిలో వెనుకబడి ఉన్నది. కర్నూలు జిల్లాలో సహజ వనరులకు కొదవలేదు. కానీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధిలో మన జిల్లా అట్టడుగున ఉందని అన్నారు. పాలక పార్టీలు ప్రజలను తమ ఓటు బ్యాంకుగా రాజకీయాలకు వాడుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం. ఇప్పటికైనా ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురుచూసే లోపు మన జీవితాలు బుగ్గిపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది. ఇప్పటికైనా అసమానత లేని అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రత్యేక హోదా కోసం, కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం పదివేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం అభివృద్ధి జరగాలంటే నిధులు కేటాయించాలి. ఇందుకోసం సిపిఎం పార్టీ రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుంచి ప్రజా రక్షణ బేరి పేరుతో అక్టోబర్ 30 నుండి బస్సు యాత్రలు చేపట్టింది. అక్టోబర్ 30న ఆదోనిలో ప్రారంభమవుతున్న ఈ బస్సు యాత్రకు ముఖ్య అతిథిగా కామ్రేడ్ అశోక్ దావలే సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు, కామ్రేడ్ ఎమ్.ఏ. గఫూర్ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ వి. రాంభూపాల్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కామ్రేడ్ రమాదేవి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవుతారు. అక్టోబర్ 30వ తేదీన ఉదయం 10 గంటలకు ఆదోనిలో పాత బస్టాండ్ నుండి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సురేష్, అబ్దుల్లా, కృష్ణ, రాజు, రాముడు, రమేష్ పాల్గొన్నారు

# ఎగువ అహోబిలంలో వైభవంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు



అహోబిలంలో పవిత్ర ఉత్సవాల దృశ్యాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 25 విభారె న్యూస్ :- ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మఠం ప్రతినిధి సంపత్, ఓ ఎస్ డి శివప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, కమ్యూనికేషన్ అధికారి సేతురామన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉత్సవాలలో ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పవిత్రలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్చకుల వేదమంత్రాల నడుమ హోమాల నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఏడాది పొడవునా స్వామి వారికి జరిగిన పూజల్లో లోపాల నివారణార్థం ఈ పవిత్ర ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. 24 నుండి ప్రారంభమైన ఉత్సవాలు 27 తో ముగుస్తాయని మఠం అధికారులు తెలిపారు. దిగువ అహోబిలంలో 27న ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు నవంబర్ 1న ముగుస్తాయన్నారు.

# వసంతోత్సవంతో ముగిసిన దసరా నవరాత్రి ఉత్సవాలు



వసంతోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 25 విభారె న్యూస్ :- దసరా నవరాత్రి ఉత్సవాలు బుధవారంఉదయం జరిగినవసంతోత్సవాలతో ఘనంగా ముగిశాయి. శ్రీ కాళికా మాత ఆలయ కమిటీ అధ్యక్షులు శిల్పి దురుగడ్డ రవీంద్రాచార్యులు ఆధ్వర్యంలో ఈనెల15 నుండి 24వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతిరోజు శ్రీ కాళికామాత అమ్మవారికి కాళికామాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅర్చకులుఅమ్మవారికిరకరకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగాముగిసినందుకుపోలీసుఅధికారులకు, మున్సిపాలిటీ అధికారులకు, పత్రికా విలేకరులకు కాళికామాత ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

# పరకాల కాంగ్రెస్ లో నాలుగు గ్రూపులు

వరంగల్, అక్టోబరు 25, (న్యూస్ పల్స్) అధికారమే లక్ష్యంగా ఏకతాటిపైకి వచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ప్పటికే మొదటి విడత అభ్యర్థుల జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెండో జాబితా విడుదల కోసం మేధో మథనం చేస్తుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఢిల్లీ స్థాయిలో కసరత్తు జరుగుతుంది. గెలుపు గుర్రాలను మాత్రమే బరిలో దింపేలా ప్లాన్ చేస్తోంది. అంతే ధీటుగా అసమ్మతి నేతలను దారికి తెచ్చుకునేందుకు బుజ్జగింపులు వేగవంతం చేస్తోంది. కొన్ని నియోజక వర్గాల్లో కొత్త నేతల ఎంట్రీతో టిక్కెట్ ఫైట్ ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల నియోజకవర్గం నుండి నలుగురు నాయకులు టిక్కెట్ రేసులో డీ అంటే ఢీ అనుకుంటున్నారు. ఇప్పటికే ఇద్దరు పాత నాయకులు మీసాలు మెలేసుకుంటుంటే.. తాజాగా మరో ఇద్దరు కొత్త నాయకుల ఎంట్రీతో టీ కప్పులో తుఫాన్ వాతావరణం నెలకొంది. టిక్కెట్ రేసులో ఎవరికి వారు తగ్గేదే లే అంటున్నారు. గత కొద్ది రోజులుగా మాజీ ఓఒఅ కొండా మురళి నియోజక వర్గ ఇంచార్జ్ ఇనుగల వెంకట్రామిరెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గతంలో కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు దిగాయి. అందులో భాగంగా పరకాలలో స్థానిక కాంగ్రెస్ నేతలు సత్యాగ్రహ దీక్షకు దిగారు. అయితే కొండా సురేఖ, ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి వర్గీయుల మధ్య ఈ సందర్భంగా విభేదాలు బయటపడ్డాయి. ఇరు వర్గాలు బహిరంగంగానే బాహాబాహీకి దిగాయి. అప్పటి నుంచి రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ ఇద్దరు నాయకులు పరకాల టిక్కెట్ కోసం ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పారు. ఈ ఇద్దరు నేతలు ఎవరికీ వారు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. తాజాగా మరో ఇద్దరు కొత్త నేతలు ఎంట్రీ ఇచ్చారు. టిక్కెట్ మాకే అనే ధీమాతో ఉన్నారు. అన్ని హామీలతో పార్టీ కండువా కప్పుకున్నామని అప్పుడే కార్యకర్తలను ఏకం చేసే పనిలో పడ్డారు. వారిలో ఈ మధ్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మావోయిస్ట్ జాగర్ల అశోక్ అలియాస్ ఐతు ఈ ఇద్దరు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు...దీంతో పరకాల టిక్కెట్ ను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ.. ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని యోచిస్తోంది.

నర్సంపేట నుండి గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన రేవూరి ప్రకాశ్ రెడ్డి గతంలో భారతీయ జనతా పార్టీ చేరిపోయారు. తెలంగాణ ఎన్నికల సమయంలో మారిన రాజకీయ పరిణామాలతో బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పటికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం పరకాల టిక్కెట్ ఆఫర్ చేసినట్లు సమాచారం.. ఇక గాజర్ల అశోక్ అలియాస్ ఐతుకు కూడా ఈ ప్రాంతంలో మంచి పట్టుంది. బీసీ నేత, ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం. ములుగు సీతక్క తరహాలోనే పరకాల నుండి మాజీ మావోయిస్టును బరిలోకి దింపడం వర్కవుట్ అవుతుందని కాంగ్రెస్ అధిష్టానం బావిస్తుంది. టిక్కెట్ మాట దేవడెరుగు నలుగురు నేతలు తలోదారి పట్టడంతో పరకాలలో కాంగ్రెస్ నాలుగు ముక్కలైందని ద్వితీయ శ్రేణి క్యాడర్ తల పట్లు పట్టుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలో గెలుపు కోసం కసరత్తు చేస్తున్న పార్టీ నాయకత్వం ఈ ఆ అసంతృప్తి నేతలను ఎలా సంతృప్తి పరుస్తుందో చూడాలి?

# ది గ్రిల్... థియరీ షాప్ ను ప్రారంభించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.



ఎమ్మిగనూరు అక్టోబర్ 25 విభారె న్యూస్. బుధవారం రోజు పట్టణంలో వీవర్స్ కాలనీ మైదానం ఎదురుగా మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్ అన్న ఇర్ఫాన్ నూతనంగా ది గ్రిల్.. థియరీ షాప్ ను నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 25:: నంద్యాల పట్టణంలో సచివాలయ సిబ్బందితో బుధవారం మున్సిపల్ కార్యాలయం యందు నిర్వహించిన సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి సచివాలయ సిబ్బంది కి తగు సూచనలు చేశారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ హెచ్చరించారు. తమ బయోమెట్రిక్ హాజరునురోజుకు మూడు సార్లు ప్రతిరోజుఉదయం 10:30 గంటల లోపు, తర్వాత మధ్యాహ్నం 2:30 నుండి3.00 గంటల మధ్య స్పందననిర్వహణ కోసం, సాయంత్రం5.00 గంటల తర్వాత చివరిగానమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైరుహాజరు కావడం జరుగుతోందన్నారు. స్పందనకు వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.



## దేవరగట్టు బన్నీ ఉత్సవాలలో ఉద్రిక్తత?ఇద్దరు మృతి

కర్నూలు,దేవరగట్టు బన్నీ ఉత్సవాలలో ఉద్రిక్తత నెలకొంది. ఇద్దరు మృతి చెందారు. ఉత్సవాల్లో సుమారుగా రెండు లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. మాలమల్లేశ్వర స్వామి వారిని దక్కించుకునేందుకు కర్రల సమరం జరిగింది. కర్రలకు ఇనుపరింగులు తగిలించి భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు చెట్టు ఎక్కారు. బరువుకి కొమ్మవిరిగి పడటంతో ఇద్దరు మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. ఇక కర్రల సమయంలో 100 మందికిపైగాగాయాలపాల య్యారు. ఆకతాయిలుకొందరు దివిటీ కాగడాలను గాలి లోకి విసి రారు. గాయా పడిన వారిని పలువురి పరిస్థితి విషమంగా వుంది. , ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## హత్య కేసులో ముద్దాయి అరెస్టు

### బద్వేలు రూరల్ సీఐ సుదర్శన్ ప్రసాద్

బద్వేలు , బి కోడూరు మండలం అంకనగొడుగునూరు ఎస్సీ కాలనీకి చెందిన కోడూరు విజయరావు అనునతడు తన తమ్ముడైన కోడూరు రాంబాబు అనునతడు తరచుగా తాగి వచ్చి మీకు ఇల్లు ఉన్నది నాకు ఇల్లు మీారు ఇవ్వలేదు, మన నాయనకు సంబంధించిన భూమిని నాకు పంచలేదు అంటూ తనను తన భార్యను బూతులు తిడుతున్నాడని, గతంలో కూడా తనను కొట్టి గాయపరిచాడని, చంపుతానని బెదిరిస్తున్నాడని అతడిపై కక్ష పెంచుకొని ఈనెల 18వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో యధావిధిగా సదరు రాంబాబు తాగి వచ్చి తనను తన భార్యను బూతులు తిడుతూ ఉండగా విజయరావు కోపోద్రిక్తుడై తన వద్ద ఉన్న తుమ్మకట్టేతో రాంబాబు ముఖం పైన,, తల మీద, చాతి మీద బలంగా నాలుగు ఐదు సార్లు కొట్టడంతో తలకు తీవ్ర రక్తగాయమై పడిపోగా అతడి అన్న భాస్కర్ ఆసుపత్రికి తరలించగా అప్పటినుండి తిరుపతి రూయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండి 22.10.23వ తేదీ మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో రాంబాబు కోలుకోలేక మరణించగా ఈ విషయమై మృతుడి భార్య రామలీల ఫిర్యాదు మేరకు బి.కోడూరు పోలీస్ స్టేషన్లో హత్య కేసు నమోదు చేయడమైనది. ఈ కేసులో ముద్దాయి అయిన కోడూరు విజయరావును బద్వేలు రూరల్ సీఐ ఎం సుదర్శన్ ప్రసాద్ 23.10.2023 వ తేదీ సాయంత్రం 6 గంటలకు అతని ఇంటి వద్ద అరెస్టు చేసి ఈ దినము కోర్టుకు హాజరు పరచడమైనది.

## పోలవరంలో మంత్రి అంబటి పర్యటన

ఏలూరు,ఏలూరు జిల్లా పోలవరంలో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు బుధవారం పర్యటించారు. ప్రోజెక్ట్ లో దిగువ కాఫర్ డ్యాం వద్ద జరగుతున్న డి వాటరింగ్ వనులను పరిశీలించారు. తరువాత ఎగువ, దిగువ కాఫర్ డ్యాం ల మధ్య ఉన్న సీ ఫేజ్ నీటిని మరల్చేందుకు నిర్మాణం చేస్తున్న కాలువల పనులను మంత్రి పరిశీలించారు.

## నారా భువనేశ్వరి పరామర్శ

తిరుపతి తిరుపతి చంద్రగిరి లో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన చిన్నబ్బ నాయుడు కుటుంబాన్ని నారా భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. చిన్నబ్బ కుటుంబానికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేసారు. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# వైసీపీ ఓడిపోతే...నేతల్లో నైరాశ్యం..?

విజయవాడ, అక్టోబరు 25,వైసీపీలో తీవ్ర నైరాశ్యం అలుముకుంది. భవిష్యత్తు బెంగ పట్టుకుంది. రేపు ఏమవుతుందోనన్న భయం వెంటాడుతోంది. గత నాలుగున్నర ఏళ్లుగా వ్యవహరించిన తీరు.. ఆర్థిక ఇబ్బందులు వెరసి సగటు వైసీపీ అభిమాని తెగ భయపడుతున్నాడు.తమ అధినేత తమను పావులుగా చేసి ఏ విధంగా ఆడుకున్నది కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుండడంతో.. ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు.మాచర్లలో వైసీపీ కార్యకర్త ఒకరు రోడ్డు మీదే తన బైకును తగులు పెట్టాడు. వైసీపీ నేతలు తనతో చేయించుకున్న పనులను చెప్పి కన్నీరు మున్నీరయ్యాడు. ఆర్థికంగా నష్టపోయిన తీరు, అటు ప్రత్యర్థులకు టార్గెట్ అవ్వడాన్ని జీర్ణించుకోలేకపోయాడు. అయితే ఇది ఒక మాచర్ల యువకుడిదే కాదు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యకర్తలది ఇదే పరిస్థితి. పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని.. గట్టిగానే కృషి చేస్తే పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక తమకు తిరుగు లేదని భావించిన వారు రెచ్చిపోయారు. ప్రజలతో పాటు ప్రత్యర్థులపై సైతం విరుచుకుపడ్డారు. కానీ దాని ద్వారా వారికి ప్రత్యేకంగా వచ్చే ప్రయోజనం ఏదీ లేకుండా పోయింది.అధినేత జగన్ రాజకీయాన్ని ఓ వ్యాపార కోణంలో చూశారు. ఆ వ్యాపారంలో పార్టీ శ్రేణులు పావులుగా మారారు. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన పార్టీ కార్యకర్తను సైడ్ చేశారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను అడ్డం పెట్టుకుని.. నేరుగా తానే రాజకీయ లబ్ధి పొందాలని జగన్ చూశారు. ఇది తెలియని పార్టీ శ్రేణులు ఇష్టారాజ్యంగా వ్యవహరించాయి.

పోనీ ఆర్థికంగా బలోపేతం అయ్యారంటే అదీ లేదు. ఏవేవో ఊహించుకొని భ్రమపడ్డారు. కనీసం తాము నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు వంటి నిర్మాణాలకు సైతం బిల్లులు చెల్లించలేదు. ఇటు గోడ దెబ్బ, అటు చెంప దెబ్బ అన్నట్టు పరిస్థితి మారింది.అయితే ఇది మంత్రులు, ఎమ్మెల్యేల స్థాయి వరకు వచ్చింది. ప్రభుత్వంలో ఉన్న ఆ నలుగురు తప్ప.. మిగతావారు లబ్ధి పొందింది అంతంత మాత్రమే. ల్యాండ్, శాండ్, వైన్.. ఇలా అన్నింటా పెత్తనం కొద్దిమందికే దక్కింది. దీనికి తోడు రాష్ట్రంలో ప్రతీకార రాజకీయాలు.. మంత్రులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చంద్రబాబు నుంచి కిందిస్థాయి నేతల వరకు కేసుల నమోదు చూస్తున్న వైసీపీ మంత్రులు, కీలక నేతలు.. రేపు అధికారం మారితే పరిస్థితి ఏ స్థాయిలో ఉంటుందోనని భయపడుతున్నారు. సీఎం జగన్ తన ప్రతీకార రాజకీయాల కోసం తమను బలి పశువు చేశారన్న కామెంట్ వైసీపీలో బలంగా వినిపిస్తోంది. ప్రజలు అంతులేని మెజారిటీ ఇస్తే.. ఇప్పుడు ఈ పరిస్థితికి ముమ్మాటికీ సీఎం జగనే కారణమని మెజారిటీ వైసిపి నేతల అభిప్రాయం. ఇక దిగువ స్థాయి నేతల గురించి చెప్పనక్కర్లేదు. ఎటువంటి ఆర్థిక స్వాంతన దక్కకపోవడం, ప్రత్యర్థులకు టార్గెట్ అయ్యే అవకాశం ఉండడంతో వారు తెగ భయపడిపోతున్నారు. అధినేత తీరుతోనే.. తమకు ఈ పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు.

# విశాఖ టూ సింగపూర్..రెడీ అవుతున్న క్రూయిజ్

విశాఖపట్టణం, అక్టోబరు 25, జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్, సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం ఇక విహార ప్రపంచానికి కూడా సరికొత్త డెస్టినీగా అవతరించబోతోంది. అద్భుత అందాలతో పులకరింపచేసే విశాఖ నగరం మీదుగా క్రూయిజ్‌లను నడిపేందుకు అత్యంత విలాసవంతమైన క్రూయిజ్ షిప్పుల సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ముల్లోకాలను మైమరిపించే అందాలు ఉన్న విశాఖ నుంచి ప్రపంచంలోని పలు నగరాలకు క్రూయిజ్‌లను నడిపేందుకు ప్రపంచ ప్రఖ్యాత క్రూయిజ్ సంస్థ లిట్టోరల్ క్రూయిజ్స్ ఆసక్తిగా ఉంది. కేవలం ఆసక్తి మాత్రమే కాదు ఆ దిశగా కార్యాచరణలోకి కూడా దిగేసింది. ఇటీవలే అద్భుతమైన 'స్టేట్ ఆఫ్ ది ఆర్ట్'తో విశాఖలో నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మీదుగా డిసెంబర్ నుంచే తొలి సర్వీస్ ప్రారంభించేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ.విశాఖ నుంచి చెన్నైకు గతంలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ నిర్మాణం కాక మునుపే ప్రముఖ క్రూయిజ్ షిప్ సంస్థ కార్డెలియా 11 అంతస్తులు ఉన్న విలాసవంతమైన క్రూయిజ్‌లను నడిపింది. అప్పట్లో వాటికి విపరీతమైన గిరాకీ ఉండేది. టెర్మినల్ లేకపోవడంతో పార్కింగ్‌తో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న కార్డలియా తన గమ్యస్థానాలను మార్చుకుంది. దీంతో ప్రస్తుతం వస్తుందని ఆశిస్తున్న లిట్టోరల్ సంస్థ నిర్వహించనున్న క్రూయిజ్ షిప్ 10 అంతస్తుల మేర ఉండనుంది. వీటిలో 1,200 నుంచి 1,500 మంది వరకూ ప్రయాణించవచ్చు. ఫుడ్ కోర్టులు, మల్టీ కుజైన్ రెస్టారెంట్లు, విలాసవంతమైన బార్లు, ఆహ్లాదాన్ని పంచే స్పా, గొప్ప సౌండ్ సిస్టమ్స్ ఉన్న థియేటర్, అంతకుమించిన నైట్ క్లబ్, స్విమ్మింగ్ పూల్స్, ఫిట్‌నెస్ సెంటర్, కిడ్స్ ప్లే సెంటర్‌లు ఒకటేమిటి స్వర్గం అంతా అక్కడే ఉండబోతోందట. ఇవన్నీ ఒప్పందాల స్థాయి దాటి సేవలు ప్రారంభం అయితే మాత్రం విశాఖ ప్రతిష్ట మరోసారి అంతర్జాతీయ పటాలపై మారుమోగనుందిలిట్టోరల్ క్రూయిజ్స్ మొదట చెన్నై నుంచి సింగపూర్‌కు విలాసవంతమైన క్రూయిజ్ సేవలు అందించేందుకు సిద్ధమైంది. తొలి సర్వీసు నడిపేందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేసిన లిట్టోరల్ తాజాగా ఆ రూట్‌ను మార్పు చేసుకుని మరింత ఎనర్జిటిక్‌గా ముందుకు వస్తోంది. ఆ కొత్త రూట్ మన విశాఖ మీదుగా వెళ్లాలని నిర్ణయించుకోవడం.. దీనికి తోడు భారత్, శ్రీలంక, మాల్దీవుల్లో పర్యటించే విధంగా ప్రారంభం కానున్న మరో క్రూయిజ్ సర్వీస్ కూడా ఆ రూట్‌లో విశాఖను కూడా కలపాలని నిర్ణయించడం విశేషం. ఆయా టూరిస్ట్ క్రూయిజ్ షిప్ ప్రతినిధులు విశాఖపట్నం పోర్టు అథారిటీ అధికారులతో పాటు కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర పర్యాటక శాఖతో సంప్రదింపులు జరిపి ఒప్పందాలు కూడా కుదుర్చుకోవడం విశేషం. ఆయా క్రూయిజ్‌ల విహారానికి అవసరమైన అనుమతులు కూడా ఇచ్చేందుకు వైజాగ్ పోర్టు అంగీకారం తెలిపింది. అతి త్వరలోనే ప్రారంభం కానున్న ఈ సర్వీసుల వివరాల్ని వెల్లడించేందుకు చెన్నైకి చెందిన లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ సన్నద్ధమవుతోంది.ముంబైలో ఈనెల 17 నుంచి 19 వరకు గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ ? జీఎంఐఎస్ ? 2023 జరిగింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు జరిగాయి. ఈ సమ్మిట్‌లో పాల్గొన్న లిట్టోరల్ క్రూయిజెస్ లిమిటెడ్ ప్రమోటర్ రాజా వైజ్‌తో పాటు చెన్నైకి చెందిన వోక్ పోర్టు అథారిటీ, ట్యుటికోరిన్ పోర్టులు పరస్పర అంగీకార ఒప్పందంపై సంతకాలు కూడా అయ్యాయి. వీటి ప్రకారం చెన్నై కేంద్రంగా విశాఖ మీదుగా రెండు క్రూయిజ్‌లు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. వాటిలో ఒకటి చెన్నై టూ సింగపూర్ వయా వైజాగ్. విశాఖలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, విశాఖ పోర్టు అథారిటీ ఇటీవలే సంయుక్తంగా నిర్మించిన ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్‌ను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ ఏడాది సెప్టెంబర్ 2న ప్రారంభించారు. ఆ అధునాతన టెర్మినల్ అందుబాటులోకి రావడంతో విశాఖ అంతర్జాతీయ డెస్టినేషన్‌గా మారింది. క్రూయిజ్‌లో విహరించేవారికి అవసరమైన అన్ని సౌకర్యాలుంటాయన్న కారణంతో ఈ సర్వీస్‌ను విశాఖ మీదుగా నడపాలని భావించినట్టు లిట్టోరల్ క్రూయిజ్ ప్రకటించడం విశేషం.జీఎంఐఎస్ ? 2023లో జరిగిన మరో ఒప్పందంలో సుమారు 1,200 కోట్ల రూపాయల పెట్టుబడితో భారత్-శ్రీలంక మాల్దీవుల మధ్య మరో లగ్జరీ క్రూయిజ్ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. ఈ సర్వీసును కూడా లిట్టోరల్ సంస్థనే అందివ్వనుంది. వీలైనంత త్వరగా ఈ సర్వీసు కూడా విశాఖ మీదుగా ప్రారంభించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా సుమారు 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నట్టు ఒప్పంద సంస్థ తెలిపింది.

# బాలినేని వర్సెస్ వైవీ



ఒంగోలు, అక్టోబరు 25, బాలినేని శ్రీనివాస రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి.. ఈ రెండు పేర్లు చెప్పగానే మనకి గుర్తొచ్చేది సీఎం జగన్ మోహన్ రెడ్డే. ఈ ఇద్దరూ జగన్ కు దగ్గరి బంధువులే. వైవీ సుబ్బారెడ్డి వైఎస్ జగన్ కు వరసకు చిన్నాన్న కాగా.. బాలినేని బంధువుతో పాటు జగన్ కాంగ్రెస్ తో విభేదించి సొంత కుంపటి పెట్టుకున్న రోజులలోనే ఆయనతో నడిచిన వారిలోఒకరు. అందుకే సుబ్బారెడ్డిని జగన్ టీటీడీ చైర్మన్ ను చేస్తే.. బాలినేనికి జగన్ తొలి క్యాబినెట్ లో అవకాశం ఇచ్చారు. కాగా సుబ్బారెడ్డికి మరోసారి టీటీడీ చైర్మన్ గా అవకాశం ఇస్తే.. బాలినేనిని మాత్రం రెండున్నరేళ్ల తర్వాత మంత్రి పదవి నుండి తప్పించారు. అదే సమయంలో అదే ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి మరో మంత్రి ఆదిమూలపు సురేష్ కేబినెట్ లో కొనసాగించారు. దీంతో అప్పటి నుండే బాలినేని తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. వైసీపీలో ఉంటూ సమయం వచ్చినప్పుడల్లా సొంత పార్టీలో రెబల్ గా వాయిస్ వినిపిస్తున్నారు. సొంత పార్టీ నేతల తప్పులను ఎత్తి చూపుతూ అధిష్టానానికి కంట్లో నలుసుగా మారిపోయారు.ఆ మధ్య తన అనుచరులను పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో మీడియా ముఖంగా వైసీపీ పెద్దలపై విరుచుకుపడిన బాలినేని.. తన వాళ్లపై సస్పెన్షన్ ఎత్తేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అల్టిమేటం జారీ చేశారు. ఆ తర్వాత మరోసారి జిల్లాలో తన మాటకు విలువ లేకుండా చేశారని, పోలీసుల నుండి రెవెన్యూ అధికారుల వరకు ఎవరికీ తన మాట అంటే లెక్కలేకుండా పోయిందని ఆవేశాన్ని వెళ్లగక్కారు. దీంతో పలుమార్లు వైసీపీ పెద్దలు బుజ్జగించి బాలినేనిని కూల్ చేస్తూ వస్తున్నారు. నిజానికి ఇక్కడ వైసీపీలో బాలినేని వర్సెస్ సుబ్బారెడ్డి యుద్ధం జరుగుతుంది. ఈ క్రమంలోనే సుబ్బారెడ్డి, ఆయన అనుచరులు కలిసి చేసిన ఓ భూ ఆక్రమణల కుంభకోణం బాలినేని చేతికి చిక్కింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలినేని.. ఈ కుంభకోణంలో ఎంతటి వారున్నా వదలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ, పోలీసులు బాలినేనిని లెక్కచేయకుండా సుబ్బారెడ్డికి మద్దతుగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బాలినేని పోలీసులపై కూడా ఫైర్ అయ్యారు. ప్రకాశం జిల్లాలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అనుచరులు కొందరు నకిలీ పట్టాలు తయారు చేసి భూవివాదాలకు పాల్పడ్డారు. ఈ ముఠా చాలా పెద్ద స్థాయిలో అక్రమాలకు పాల్పడింది. బాలినేని ఫిర్యాదుతో పోలీసులు 10 మందిని అరెస్ట్ చేశారు. కానీ, ఈ కేసులో పోలీసులు అసలు వారిని వదిలేసి కొసరు వారిని పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసును తప్పు దోవ పట్టించారని..ఆరోపిస్తూ అందుకు నిరసనగా బాలినేని సెక్యూరిటీని సరెండర్ చేశారు. ఈ సందర్భంగా బాలినేని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత మళ్ళీ అధిష్టానం పెద్దలు ఎలాగోలా బాలినేని కూల్ చేశారు. కానీ, అసలు ఈ భూ కుంభకోణం ఏంటి అన్నది మాత్రం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది ఒంగోలులో వెలుగు చూసిన ఈ నకిలీ రిజిస్ట్రేషన్ల కుంభకోణం ఒక్క ఒంగోలుకు పరిమితమవలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారసులు దగ్గర్లో లేని ఆస్తులను, ఎలాంటి అండా లేని వృద్ధుల ఆస్తులను, పలుకుబడి లేని వారి ఆస్తుల్ని ముఠా టార్గెట్ చేసి.. అప్పటికప్పుడు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి బెదిరింపులకు దిగేవారనీ. త్రుణమో పణమో ఇచ్చింది తీసుకుని తమకు రిజిస్ట్రేషన్ చేయకపోతే ప్రాణాలు పోతాయని బెదిరించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారనీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా పోలీసులను ఆశ్రయిస్తే రాజకీయ పలుకుబడితో వారిని మేనేజ్ చేయగా.. పోలీసులు కూడా ఈ వ్యవహారాలన్నీ సివిల్ కేసులని దాటవేయడంతో బాధితులు ముఠాకి లొంగిపోయి వారు చెప్పినట్లు తలొగ్గేవారని అంటున్నారు. ఈ నకిలీ డాక్యుమెంట్లను సృష్టించిన వ్యవహారంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారుల పాత్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. వ్యవస్థలన్నీ వ్యవస్థీకృతంగా కలిసి ఈ కుంభకోణానికి తెరతీసినట్లు తెలుస్తున్నది. ఇది ఒక్క ఒంగోలులో మాత్రమే కాదని రాష్ట్రంలో పలు జిల్లాలలో భారీ స్థాయిలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ కేసును ఏ దర్యాప్తు సంస్థకు ఇచ్చేది లేదని.. తామే 'లోతు'గా దర్యాప్తు చేస్తామని ఏపీ పోలీసులు చెప్తున్నారు.

# కాన్ఫిడెన్స్...కన్ఫ్యూజన్

విజయవాడ, అక్టోబరు 25,ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు అటూ ఇటూగా ఆర్నెళ్ల టైం ఉంది. ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టడానికి ఏ రాజకీయ పార్టీకైనా ఇదే సరైన సమయం. అధికార పక్షం సంగతేమో కానీ ప్రతిపక్షాలు మాత్రం ఇంకా కన్ఫ్యూజన్‌లోనే ఉన్నాయి. చివరి నిముషంలో తిమ్మిని బమ్మిని చేయగల చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నారు. ఆయన ఎప్పుడు బయటకు వస్తారో ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. వారసుడు లోకేష్ ఎక్కువ కాలం ఢిల్లీ లోనే ఉంటున్నారు. చంద్రబాబు సతీమణి రంగంలోకి దిగినా జనం నుంచి అనుకున్నంత సింపతీ రావడం లేదు. రాబోయే ఎన్నికల కంటే చంద్రబాబును జైల్లో ఉండటమే తెదేపాను ఎక్కువ భయపెడుతోంది. ఆ పార్టీ పార్టీ పుణ్యకాలమంతా కోర్టుల చుట్టూ తిరగడంలోనే గడిచిపోతోంది. అధినేత ఊచలు లెక్కపెడుతుండటంతో పార్టీకి దిశా నిర్దేశం కరవైంది. లైట్లు ఆర్పేసి, సంకెళ్లు వేసుకుని, విజిల్స్ వేసి... బాగా పబ్లిసిటీ చేస్తున్నా... పార్టీకి అనుకున్నంత మైలేజీ రావడం లేదు. తెలుగుదేశంలో పొత్తు పెట్టుకుంటున్నామని జనసేన అధినేత బాహాటంగా ప్రకటించి చాలా కాలమైనా, ఇంకా తేలాల్సిన లెక్కలు చాలానే ఉన్నాయి.. పవన్ కళ్యాణ్ యాభై సీట్లు కోరుకుంటున్నారు. తెలుగుదేశం 25 దగ్గర ఆపేయొచ్చు. పవన్ తనకు బలం కావాలి అనుకుంటోంది సైకిల్ పార్టీ. అంతే తప్ప తన బలాన్ని జనసేనకు పంచాలని అనుకోవడం లేదు. పొత్తులో సీట్లు కోల్పోయే రెండు పార్టీల్లోని నాయకుల అసంతృప్తి సెగలు... ఉభయ పార్టీల విజయావకాశాల మీద ప్రభావం చూపిస్తాయి. జనసేనతో పొత్తుకు సై అన్న బీజేపీ తెలంగాణ ఎన్నికల వరకూ వేచి చూస్తుంది. ఆ ఫలితాల మీద కమలం 'ఆంధ్ర' రాజకీయం ఆధారపడి ఉంటుంది. జనసేన, తెలుగుదేశం ఉమ్మడి కార్యాచరణ, మ్యానిఫెస్టో లాంటి అంశాల గురించి ఇప్పటి వరకూ ఎలాంటి ముందడుగూ లేదు. రాజమండ్రిలో సోమవారం జరిగిన సంయుక్త సమావేశంలో తేలిందేమీ లేదు. మరోవైపు వై నాట్ 175 అంటూ వైకాపా కార్యాచరణను సిద్ధం చేసుకుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులతో ఈ నెల 25 నుంచి బస్సు యాత్రను ప్రారంభిస్తోంది. గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీల్లో తొంభై తొమ్మిది శాతం అమలు చేశామని ముఖ్యమంత్రి జగన్ చెబుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా వైకాపాతోనే ఉంటారని ఆయనే కాకుండా, పార్టీ నేతలంతా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. వైకాపా నేతలు గెలుపు గురించి ఆలోచించడం మానేసి, రాబోయే మెజార్టీ మీదే లెక్కలు వేసుకుంటున్నారు. అంత స్థాయిలో ఉంది వాళ్ల ఆత్మవిశ్వాసం. ఐదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికలను కాన్ఫిడెంట్‌గా ఎదుర్కొంటుంటే.. ప్రతిపక్ష పార్టీలు తమ వ్యూహాల విషయంలో ఇంకా కన్ఫ్యూజన్‌లోనే ఉన్నాయి. ఇదీ ఆంధ్రప్రదేశ్ రాజకీయ వైచిత్రి. ఎవర్ని నిలబెట్టాలి, ఎవర్ని పడగొట్టాలి అనే విషయంలో మాత్రం ఓటర్ మాత్రం చాలా క్లారిటీగానే ఉన్నాడు. ఆర్నెళ్లు ఆగితే ఆ విషయంలో మనకూ క్లారిటీ వస్తుంది

# కూటమితో... మారుతున్న అంచనాలు

రాజమండ్రి, అక్టోబరు 25, ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. పట్టుమని ఆరు నెలల వ్యవధి కూడా లేదు. సంక్రాంతి తర్వాత ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఏపీలో పొలిటికల్ హై టెన్షన్ నెలకొంది. అధికార వైసిపి సైతం అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా రెండోసారి గెలవాలన్న కృతనిశ్చయంతో ఉంది. అటు విపక్షాలు సైతం సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ముఖ్యంగా తెలుగుదేశం, జనసేన కూటమి కట్టడంతో ఏపీలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. హోరాహోరి పోరాటం తప్పదని అంచనాలు వెలువడుతున్నాయి. అటు అధికార పక్షం సైతం ఈ కూటమిని చూసి కలవర పడుతోంది.వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలతోనే గెలుపొందుతామని జగన్ భావిస్తున్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్న దృష్ట్యా.. గుంప గుత్తిగా ఓట్లు పడతాయని అంచనా వేస్తున్నారు. అయితే తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అభివృద్ధి లేదని, చాలా వర్గాలు దగాపడ్డాయని, వారంతా వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని విపక్షాలు అంచనా వేస్తున్నాయి.అందుకే గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. విశ్లేషణలు సైతం భిన్నంగా వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీతో జనసేన కూటమి కట్టిన తర్వాత సీన్ సమూలంగా మారింది. అప్పటివరకు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ బలం పెంచుకునే క్రమంలో చతికిల పడింది. అయితే ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం ఉంది. దానికి పవన్ చరిష్మ తోడు కావడంతో కూటమి గెలుపుపై నమ్మకం ఏర్పడింది. అంతులేని ప్రజా వ్యతిరేకత, పవన్ చరిష్మ,టిడిపి క్షేత్రస్థాయిలో ఉన్న బలం? కూటమికి ప్లస్ పాయింట్ గా నిలవనున్నాయి.ఇప్పటికే అధికార వైసీపీకి ఉద్యోగులు,ఉపాధ్యాయులు దూరమయ్యారు. వారంతా కూటమికి మద్దతు పలికే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు అమలు కాక.. దగా పడ్డ అన్ని వర్గాల వారు ఓటమి వైపు చూసే అవకాశం ఉంది. వైసిపి ప్రభుత్వ చర్యలతో చాలా వర్గాలు బాధితులుగా మిగిలారు. వారంతా సైతం కూటమికి జై కొట్టే పరిస్థితి ఉంది.కూటమితో ప్రధానంగా కాపు, కమ్మ సామాజిక వర్గాలు సంఘటితమయ్యే అవకాశం ఉంది. రెండు పార్టీల మధ్య ఈ సామాజిక వర్గాల ఓట్లు బదలాయింపు జరిగితే దాదాపు 70 నియోజకవర్గాల్లో కూటమి సునాయాస విజయం తప్పదని అంచనాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి అభ్యర్థులు స్వీప్ చేసే అవకాశం ఉంది. అమరావతి రాజధాని ప్రభావంతో గుంటూరు, కృష్ణాజిల్లాలో వైసిపి వెనుకబడిన పరిస్థితి కనిపిస్తోంది. అటు ఉత్తరాంధ్రలో సైతం టిడిపి, జనసేనలకు సానుకూల పవనాలు కనిపిస్తున్నాయి. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత మారిన పరిణామాలు సైతం కలిసి రానున్నట్లు తెలుస్తోంది. ఇలా ఎలా చూసుకున్నా టిడిపి, జనసేన కూటమి పవర్ లోకి వచ్చే అవకాశాలు ఎక్కువ అని విశ్లేషణలు ప్రారంభమయ్యాయి

# బాబు కుటుంబమంతా అవినీతిలో మునిగిపోయింది

గుడివాడ ,నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రపై మాజీ మంత్రి కొడాలి నాని సెటైర్లు వేసారు. కొడాలి నాని మాట్లాడుతూ నిజం గెలిచింది కాబట్టే చంద్రబాబు జైల్లో ఉన్నాడు. భువనేశ్వరి కూడా నిజం గెలవాలనుకుంటే చంద్రబాబు జీవితంలో బయటకు రాడు. చంద్రబాబు కుటుంబమంతా అవినీతి సొమ్ముతో మునిగిపోయింది. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఏ స్థితిలో ఉన్నారు భువనేశ్వరి ఏ స్థాయిలో ఉంది. రెండు ఎకరాలతో ప్రారంభమైన చంద్రబాబు ప్రస్థానం నేడు 2వేల కోట్లు దాటింది. 40 రోజుల్లో ఢిల్లీ లాయర్లకు 35 కోట్లు ఏ విధంగా ఫీజులు కట్టారు. కష్టపడి పొలం దున్నగా వచ్చిన డబ్బుతోనే ఏడు కోట్లతో రూపొందించిన బస్సులో యాత్ర చేస్తున్నారా అని ప్రశ్నించారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



మంత్రాలయం, అక్టోబర్,25, (విభారే న్యూస్ ):కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామానికి చెందిన ఈడిగ మంజునాథ్ గౌడ్ అనే వ్యక్తి నాలుగు బాక్సుల్లో అక్రమంగా కర్ణాటక మద్యం ను నెంబర్ ప్లేట్ లేని యూనిక్రాన్ బైకుపై తరలిస్తుండగా మాధవరం తండా రోడ్డులో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బుధవారం మాధవరం ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాలివీ.. ఈడిగ మంజునాథ్ గౌడ్ కర్ణాటక రాష్ట్రం గిల్లే సుగురు క్యాంప్ నుండి బైక్‌పై తీసుకొస్తున్న నాలుగు బాక్సుల్లో 384 మద్యం( 90ఎంఎల్ )టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి,బైక్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## దూదేకులకు చట్ట సభలలో ప్రాధాన్యత కల్పించాలి



పెద్దకడబూరు అక్టోబరు 25 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని కంబదహాల్ లో దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ దస్తగిరి, దూదేకుల సంఘం మండల అధ్యక్షుడు ఫకీరప్ప ఆధ్వర్యంలో బుధవారం సింహగర్జన పోస్టర్లను విడుదల చేశారు. దూదేకుల పింజరి/ నూర్ భాషా/ కులాల వారికి చట్ట సభలలో ఆరు ఎమ్మెల్యే సీట్లు రెండు ఎంపీ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దూదేకుల వారినిఅన్నిరాజకీయపార్టీలుఓటుబ్యాంకుగావాడుకుంటున్నారన్నారు

## వ్యవసాయ కూలీలకు నెలకు 10వేలు పింఛన్ ఇవ్వాలి




పెద్దకడబూరు అక్టోబరు 25 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దకడబూరు :వ్యవసాయ కూలీలకు, పేద కుటుంబాలకు నెలకు 10 వేల రూపాయలు పింఛన్ మరియు 35 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు నెల నెలా ఉచితంగా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్బికెయంయు మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక సచివాలయం బి1 నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రంగా కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు. కరువు నుండి పేదలను, వ్యవసాయ కూలీలను, రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. కరువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలన్నారు. రైతులు వేసిన పంటలకనుగుణంగా పంట నష్టం ఇవ్వాలని, అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేసి తిరిగి అప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశువులకు ఉచితంగా ఇవ్వాలని, గ్రామాల్లో ఉపాధి హామీ పనులను చేపట్టి, 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిజిటల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, రెక్కల గిడ్డయ్య, గోపాల్, నర్సింహులు, అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి

## సాగునీరు లేక ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి





కౌతాళం అక్టోబరు 25 విభారె న్యూస్) కౌతాళం మండలం పొదలకుంట దగ్గర ఎల్ ఎల్ సి కాలువ ను ఎండిన పంటలను పరిశీలించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి రాష్ట్రంలో మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం రైతులకు ఎందుకు సక్రమంగా సాగునీరు అందించడం లేదు అని కౌతాళం మండలం పొదలకుంట గ్రామం దగ్గర తుంగభద్ర ఎల్ ఎల్ సి సాగునీటి కాలువను చివరి ఆయకట్టకు నీరు అందక ఎండిపోయిన పంటలను మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి పరిశీలించారు వారు పంటలను పరిశీలించి అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే అధికారులు గాని, వైసీపీ ప్రభుత్వ నాయకులు గాని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అర్థం కావడం లేదని రైతులు చాలా ఖర్చులతో పెట్టుబడి పెట్టి పంట కోత కోసే సమయంలో నీరు లేకపోవడం వల్ల చాలా పంటలు ఎండి పోతుంటే వైసిపి ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కనబడడం లేదా ఎల్ ఎల్ సి అధికారులకు కనపడటం లేదా అని వారు అన్నారు పంట ఎండిపోయి, నష్టపోయిన రైతులకు తక్షణమే వరి రైతులకు ఎకరాకు 50 వేలు, మిరప రైతులకు ఎకరాకు లక్ష యాభై వేలు, పత్తి రైతులకు ఎకరాకు 70 వేలు సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే నిలిచిపోయిన సాగు నీటి సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, శివప్ప గౌడ్, డాక్టర్ రాజానంద్, పొదలకుంట సర్పంచ్ రంగస్వామి, హాల్వి హుసేని తదితరులు పాల్గొన్నారు

## కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం నవంబర్ 8న విద్యా సంస్థల బంద్.



- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 25:-విభజన హామీలు అమలు చేయాలని మోడీరాష్ట్ర అభివృద్ధి పట్ల బిజెపి నేతల నిర్లక్ష్యం..కేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఆయా రాష్ట్రాలలో తమకు అనుకూలంగా వ్యతిరేకంగా ద్వంద వైఖరి అవలంబించడం జరుగుతుందని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీ కరణ చేస్తాం పార్లమెంట్ సాక్షిగా చెప్పుతూ వచ్చేనెల ఎన్నికల జరుగుతున్న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉన్న ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కృషి చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటన పట్ల తమ వైఖరి ఏమిటో అర్థం అవుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు,పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ .ఎమ్.డి.రఫీ,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు,డీవైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్,పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి రాంబాబుఅన్నారు. బుధవారం నాడు స్థానిక సిపిఐ కార్యాలయంలో నందు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాలు 32 మంది విద్యార్థి యువజనల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమని, దీనికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోవడంలేదని వచ్చే నవంబర్ 8 నాటికి కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యక్షంగా ఆందోళనలు పాల్గొంటారని తెలిపారు. 29న నంద్యాల లో రౌండ్ టేబుల్ సమావేశం కడపలో ఫ్యాక్టరీ సాధన మరియు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి ,యువజన, మహిళా, కార్మిక ,మేధావులతో నిర్వహిస్తామని తెలిపారు.

## 28 శనివారం చంద్రగ్రహణం సందర్భంగా శాంతి హోమము.

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 విభారె న్యూస్.స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ శుక్ల పూర్ణిమ శనివారం రాత్రి అశ్వినీ నక్షత్ర మేషరాశి కర్కాటక సింహ లగ్నము లందు రాత్రి రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సంభవించును. చంద్రగ్రహణ సమయములు 1) స్పర్శ కాలం-(రా. 1-05 ని. )2) మధ్యకాలం-(రా. 1-44 ని. )3) మోక్ష కాలం-(రా. తె.2-22 ని. )గ్రహణ ఫలితములు:నక్షత్రములు రాశులు1) వృశ్చిక, ధనస్సు, తులా, కుంభరాశులకు శుభము.2) వృషభ, కన్య ,మకర ,మిథున రాశులకు మధ్యమ ఫలము.3) మీన, మేష ,కర్కాటక ,సింహ రాశులకు అశుభము.ముఖ్య విషయం చంద్ర గ్రహణ అనంతరం ఆదివారం ఉదయం 10:30 గంటలకు చంద్ర గ్రహణ శాంతి హోమము జరుగును.పైన తెలిపిన టువంటి రాశుల వారు అశ్వినీ నక్షత్రం వారు మధ్యమ ఫలితములు అశుభ ఫలితములు ఉన్నటువంటి వారు చంద్రగ్రహణ హోమ సంకల్ప ము నందు పాల్గొని చంద్రగ్రహణ హోమంలో మహా పూర్ణాహుతిని సమర్పణ చేసుకొనవచ్చును.దూర ప్రాంతాల వారు రాలేని వారు గోత్రనామాలు నమోదు చేసుకొనవచ్చును.వారి గోత్రనామాలతో చంద్రగ్రహణ హోమము జరుగును.చంద్రగ్రహణ హోమ సంకల్పం (516 రూ..)చంద్రగ్రహణ వివరములకు సంప్రదించగలరు-8919495919దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## సాగునీటి కాలువను పరిశీలించనున్న తిక్కా రెడ్డి



కౌతాళం మండలం బంటకుంట గ్రామానికి దగ్గర ఉన్న సాగునీటి కాలువలను బుధవారం మధ్యాహ్నం మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి తిక్క రెడ్డి పరిశీలించనున్నారు. కావున మండలంలోని రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి మండల నాయకులు చెన్న బసప్ప, మరియు వెంకటపతి రాజు పిలుపునిచ్చారు.

## బన్నీ ఉత్సవ మృతులకు 20 లక్షలు ఎక్స్ గ్రేషియ,5 ఎకరాల పొలం ఇవ్వాలి.

### - ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డివైఎఫ్ఐ.

ఎమ్మిగనూరు అక్టోబర్ 25 విభారె న్యూస్.ఆలూరు నియోజకవర్గం బన్నీ ఉత్సవంలో ముగ్గురు మరణించడం బాధాకరమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ నాయకులు రామేష్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక సందర్భంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బన్నీ ఉత్సవంలో మృతి చెందిన వారికి తక్షణమే మృతులు గణేష్ (19) రామాంజనేయులు (59) ప్రకాష్ (30) కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా 5 ఎకరాల దేవాదాయ భూమి ఇవ్వాలి సరైన చర్యలు తీసుకోకుండా 100 మంది కి గాయాలు ముగ్గురు ప్రజల ప్రాణాలు పోయేలాగా ఉత్సవాన్ని నిర్వహించిన ఉత్సవ నిర్వాహకుల పైన మర్డర్ కేసు నమోదు చేయాలని మీడియా వాహనాలను ధ్వంసం చేస్తున్న ప్రజల ప్రాణాలు పోయేలాగా ప్రజలు కిక్కిరిసిపోయిన ప్రేక్షక పాత్ర పోషించిన పోలీస్ అధికారుల పైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలు పోకుండా ప్రజలందరూ ఆనందంగా సంతోషంగా నిర్వహించుకునే ఉత్సవాలు నిర్వహించాలి తప్ప హింసను ప్రేరేపించే ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఉత్సవాలను ప్రజల్లో మూఢత్వాన్ని పెంచి పోషించే ఉత్సవాలను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. వేలాదిమంది పాల్గొనే ఈ ఉత్సవంలో ప్రతి సంవత్సరం ప్రజలకు భారీ గాయాలు కావడం ప్రాణ నష్టం జరగడం జరుగుతున్న ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే హింసను తగ్గించడంలో ఘోరంగా వైఫల్యం చెందుతున్న




సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్...

నిర్వాహకుల పైన మర్డర్ కేసు బుక్ చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రజలను ప్రభుత్వ యంత్రాంగం నిర్వాహకులు చైతన్యవంతం చేస్తారని తెలిపారు.వేల మంది పోలీసులు బన్నీ ఉత్సవంలో పాల్గొని ప్రేక్షక పాత్ర పోషించి ప్రజలను కంట్రోల్ చేయడంలో ప్రజల ప్రాణాలు కాపాడడంలో శాంతి భద్రతలను కాపాడడంలో మూఢనమ్మకాలను తగ్గించడంలో ఘోరంగా వైఫల్యం చెందిన పోలీసు అధికారులపై,రెవెన్యూ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారీగా ఆదాయం ఉన్న దేవస్థాన కమిటీ నుండే మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా 5 ఎకరాల పొలము ఇప్పించాలని డిమాండ్ చేశారు. బన్నీ ఉత్సవంలో మృతి చెందిన ముగ్గురికి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

## ఉపాధ్యాయుల పై ఒత్తిడి తగదు. - ఆప్తా..

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 విభారె న్యూస్.ఉపాధ్యాయులు తమ అటెండెన్స్ ను 9 గంటల ముందే వేయాలని, పిల్లల హాజరు ఉదయం 9.30 నిముషాలు లోపు ఆన్లైన్లో సబ్మిట్ చేయాలని ,సెలవు 9 గంటల లోపు అప్లై చేయాలని రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు పేర ఐ టి సెల్ పేర వాట్సాప్ ద్వారా సమాచారం చక్కర్లు కొట్టి ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తుంది ఈ విషయంలోగతంలో కమీషనర్ వారు 21/8/2022 ఇచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం 10 నిముషాలు గ్రేస్ పీరియడ్ ని టీచర్లకు అమలు చేయాలని, మరియు ఉదయం 9.15 నిముషాలకు ప్రార్ధన ముగుస్తుందని 9.30 నిముషాల లోపు విద్యార్థుల హాజరు ఆన్లైన్ లో ఎలా సబ్మిట్ చేయడం ఎలా సాధ్యమని కమీషనర్ వారు ఈ విషయం లో పాత పద్దతిలో 10.30 నిముషాల కు సమయాన్ని పొడిగించాలని, కొన్ని పాఠశాలల్లో 500 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో 15 నిముషాల లోపు విద్యార్థులు అటెండెన్స్ ఎలా ఆన్లైన్ చేయగలరని అప్తా రాష్ట్ర అద్యక్షుడు గణపతి రావు, రాష్ట్ర కార్యదర్శి కె ప్రకాష్ రావు ప్రశ్నించారు.కాబట్టి ఈ విషయం లో కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు తగు అదేశాలు జారీ చేసి టీచర్ల యందు ఏర్పడిన మానసిక ఒత్తిడి తొలగించాలి అని వారు కోరారు.

## తెల్లవారు జామున . పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 25-తెల్లవారుజామునే పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ దాసు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నారు. బుధవారం పట్టణంలో పలు ప్రాం తాలలో ఉదయం 5 గంటల నుంచే శానిటేషన్ పనులను పలువురు అధికారులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. , అసిస్టెంట్ కమిష నర్ వెంకటదాస్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి , శానిటరీ సూపర్ వైజర్ లక్ష్మీ నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ రెడ్డి. తెలవారకముందే సచివాలయ శానిటేషన్ సిబ్బంది సమన్వయంతో రోడ్లు, కాల్వలను శుభ్రం చేయిస్తున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190